సాక్షి ఒడిశా

మంగళవారం। 5। నవంబర్। 2024



శ్రీమందిరం ఆదాయం లెక్కింపు

భువనేశ్వర్: పూరీ జగన్నాథాలయం హుండీలో భక్తులు కానుకల రూపంలో సమర్పించిన ఆదాయాన్ని పాలకవర్గం సోమవారం లెక్కించారు. ఇందులో నగదు రూ.7,29,845లు, బంగారం 2 గ్రాముల 650 మిల్లీగ్రాములు వెండి 179 గ్రాముల 800 మిల్లీగ్రాములు వచ్చాయని అధికారులు తెలిపారు.



పీసీసీ కొత్త చీఫ్ ఎవరో..?

పీసీసీ కొత్త చీఫ్ వేట కొనసాగుతోంది. ఏకాభిప్రాయం కోసం ఎదురు చూస్తున్నారు.

- 8లో.



శివాలయాలు కిటకిట

కార్తీక సోమవారం నాడు శివాలయాలు కిటకిటలాడాయి. భక్తులు బారులు తీరారు.

- 8లో.

న్యూస్‌రీల్

టీచర్ బదిలీ రద్దు చేయాలి



బీఈఓను కలసిన విద్యార్థినులు

జయపురం: బొయిపరిగుడ సమితి కొలార్ పంచాయతీ టండిణిగుడ ఉన్నత పాఠశాల హాస్టల్ బాధ్యతలు చూస్తున్న టీచర్‌ను బదిలీ చేయడాన్ని విద్యార్థులు వ్యతిరేకిస్తున్నారు. సోమవారం హాస్టల్ విద్యార్థినులు బొయిపరిగుడ బ్లాక్ ఎడ్యుకేషన్ అధికారి (బీఈఓ)ను కలిసి టీచర్ బదిలీని రద్దు చేయాలని కోరారు. కొన్ని రోజుల కిందట టీచర్ ఓ విద్యార్థిని కొట్టినట్టు బీఈఓకు ఫిర్యాదు అందింది. దీంతో బీఈఓ సుకాంత దర్యాప్తు చేసి రిపోర్టును ఉన్నతాధికారులకు పంపించారు. దీంతో ఆమెను మరో స్కూల్‌కు బదిలీ చేశారు. విషయం తెలిసిన హాస్టల్ విద్యార్థినులు భోజనం కూడా చేయకుండా ఆందోళన చేశారు. హాస్టల్ నుంచి 4 కిలోమీటర్ల దూరంలో గల బొయిపరిగుడకు నడుచుకుంటూ బయల్దేరగా.. టీచర్లు వారిని వెనక్కి తీసుకెళ్లారు. కొందరు మాత్రం బీఈఓను కలిసి టీచర్ బదిలీని రద్దుచేయాలని కోరారు.

గరిటె పట్టిన ఎమ్మెల్యే



ఆశ్రమ పాఠశాలలో గరిటె తిప్పుతున్న జొరిగాం ఎమ్మెల్యే నర్సింగ బోత్ర

కొరాపుట్: నబరంగ్‌పూర్ జిల్లా జొరిగాం ఎమ్మెల్యే నర్సింగ్ బోత్ర జొరిగాం సమితి బొకడాబెడ ఆశ్రమ పాఠశాలను సోమవారం సందర్శించారు. అక్కడి భోజన పదార్థాలను పరిశీలించారు. గరిటె పట్టుకుని వంట చేయడంలో సాయం చేశారు. తాను తరచూ ఇలా ఆకస్మిక పరిశీలనలు నిర్వహిస్తానని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు



గాయపడిన యువకుడు

రాయగడ: రోడ్డు ప్రమాదంలో యువకుడు గాయపడ్డాడు. ఈ సంఘటన జిల్లాలోని మునిగుడ పోలీస్‌స్టేషన్ పరిధి గొవర్ధన్–హాటోమునిగుడ సమీపంలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. బైకుపై వస్తున్న యువకుడిని ఎదురుగా వస్తున్న కారు అదుపుతప్పి ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది . దీంతో బైకు చోదకుడు తీవ్ర గాయాలపాలయ్యాడు. క్షతగాత్రుడుని స్థానికులు మునిగుడ పీహెచ్‌సీకి తరలించారు. గాయపడిన యువకుడు కోల్‌కత్తా ప్రాంతానికి చెందిన వ్యక్తిగా పోలీసులు తెలిపారు. వివరాలు తెలియాల్సి ఉందన్నారు. కేసు నమోదు చేసిన పోలీసులు కారును సీజ్ చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గ్రీవెన్స్‌సెల్‌కు స్పందన



గజపతి కలెక్టరేట్‌లో ప్రజా సమస్యలు వింటున్న కలెక్టర్, ఎస్పీ

పర్లాకిమిడి: స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన గ్రామ ముఖి పరిపాలన, గ్రీవెన్స్ సెల్‌కు చక్కటి స్పందన వచ్చింది. కలెక్టర్ బిజయకుమార్ దాస్, ఎస్పీ జితేంద్రనాథ్ పండా, డీఆర్‌డీఏ ముఖ్య కార్యనిర్వహణాధికారి గుణనిధి నాయక్, సబ్ కలెక్టర్ అనుప్ పండా తదితరులు జాయింట్ గ్రీవెన్స్‌లో పాల్గొన్నారు. కార్యక్రమంలో 91 వినతులు వచ్చాయి. ఆరింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. కెరండీ, కత్తలకవిటి, పర్లాకిమిడి, సిద్ధమణులు గ్రామ పంచాయతీల నుంచి ప్రజలు కలెక్టర్ గ్రీవెన్స్‌కు హాజరయ్యారు. గుసాని సమితి బీడీఓ గౌర చంద్ర పట్నాయిక్, తహసీల్దార్ నారాయణ బెహేరా, జిల్లా సామాజిక సురక్షా అధికారి సంతోష్ కుమార్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దానా తుఫాన్ నష్టం రూ. 600 కోట్లు

- తుఫాన్‌కు ప్రభావితమైన గ్రామాలు 11,637
- ఇక్కట్లు పడిన 41 లక్షల మంది ప్రజానీకం



దానా తుఫాన్ బీభత్సం

భువనేశ్వర్: ఇటీవల రాష్ట్రాన్ని ముంచెత్తిన దానా తుఫాన్ రూ.600 కోట్ల మేర నష్టం కలిగించిందని అధికారులు నిర్ధారించారు. ప్రధానంగా 3 జిల్లాలు ఈ తుఫాన్‌తో విపరీతంగా ప్రభావితమైనట్లు రాష్ట్ర రెవెన్యూ, విపత్తు నిర్వహణ విభాగం మంత్రి సురేష్ కుమార్ పూజారి సోమవారం ప్రకటించారు. ఈ జాబితాలో బాలాసోర్, భద్రక్, కేంద్రాపడా జిల్లాలు ఉన్నట్లు పేర్కొన్నారు. దానా తుఫాన్ తాకిడితో మయూర్‌భంజ్, జాజ్‌పూర్, జగత్‌సింగ్‌పూర్, కటక్ జిల్లాలు పాక్షికంగా ప్రభావితమయ్యాయి. ప్రభావిత ప్రాంతాల్లో సమగ్రంగా 41 లక్షల మంది బాధితుల్ని గుర్తించారు. తుఫాన్ తదనంతర ఆకస్మిక వరదలు మరింత విపత్కర పరిస్థితుల్ని ప్రేరేపించినట్లు ప్రాథమిక నివేదిక పేర్కొంది. ఈ నెల 2వ తేదీ నాటికి దానా తుఫాన్ తాకిడితో సంభవించిన నష్టం సమగ్ర నివేదిక దాఖలు చేయాలని కలెక్టర్లకు రెవెన్యూ, విపత్తు నిర్వహణ విభాగం గడువు నిర్ధారించిన విషయం విదితమే. ఈ ఆదేశాల మేరకు 14 ప్రభావిత జిల్లాల నుంచి నివేదిక విభాగానికి అందింది.


ఈ నివేదిక ప్రాథమిక పరిశీలన ప్రకారం నష్టం రూ. 600 కోట్లుగా పేర్కొన్నారు. దీన్ని మరింత లోతుగా పరిశీలించాల్సి ఉందని మంత్రి వివరించారు. 14 జిల్లాల్లో 166 మండలాలు దానా తాకిడికి లోనయ్యాయి. వీటిలో 131 మండలాలు తీవ్రంగా ప్రభావితం అయ్యాయి. ఈ మండలాల్లో 11,637 గ్రామాలు నష్టాన్ని ఎదుర్కొన్నాయి.

విద్యుత్ విభాగానికి అపార నష్టం

దానా తుఫాన్ విపత్తు విద్యుత్ విభాగాన్ని నిలువునా కుప్ప కూల్చింది. ఈ విభాగానికి అత్యధిక నష్టం వాటిల్లింది. క్షేత్ర స్థాయిలో కలెక్టర్ల నివేదికని క్షుణ్ణంగా పరిశీలించిన తదుపరి సహాయ సహకారాల కోసం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, విపత్తు నిర్వహణ విభాగం మంత్రి సురేష్ కుమార్ పూజారి తెలిపారు.

సత్వర సహాయం విడుదల


దానా తుఫాన్ తదనంతర సహాయ, పునరుద్ధరణ కార్యకలాపాల కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుంది. చేతిలో అందుబాటులో ఉన్న కేంద్ర ప్రభుత్వం నిధుల్ని తాత్కాలికంగా వినియోగించేందుకు సిద్ధమవుతోంది.



బలభద్రుని హరిహర స్వరూపం

భువనేశ్వర్: పవిత్ర కార్తీక మాసం సందర్భంగా పూరీ శ్రీ మందిరంలో హరిహర స్వరూపునిగా బలభద్ర స్వామి దర్శనమిచ్చారు. కార్తీక మాసం అమావాస్య తర్వాత నుంచి ప్రతి సోమవారం బలభద్ర స్వామి మూల విరాట్‌ను హరిహరునిగా అలంకరిస్తారు. ఈ సందర్భంగా మూల విరాట్టుని శ్వేత, కృష్ణ వర్ణం వస్త్రాలతో అలంకరిస్తారు. కార్తీక మాసం శుక్ల దశమి వరకు ప్రతి సోమవారం హరిహర స్వరూపునిగా శ్రీ మందిరం రత్న వేదికపై బలభద్ర స్వామి దర్శనమిస్తారు. ప్రాతః కాల సేవాదుల తర్వాత ఈ అలంకరణ చేపడతారు. ఈ అలంకరణలో 32 రకాల బంగారు ఆభరణాలు వినియోగిస్తారు.

మేఘనాథ్ ప్రహరీ సంరక్షణ ప్రారంభం



నీరు చిమ్మడంతో నాచుబారిన మేఘనాథ్ ప్రహరీ వెలుపలి భాగం

భువనేశ్వర్: జగన్నాథ స్వామి కొలువు దీరిన శ్రీ మందిరం ప్రహరి మేఘనాథ్ గోడల నుంచి నీరు చిమ్ముతోంది. ఈ పరిస్థితి సర్వత్రా ఆందోళన కలిగిస్తుంది. భారత పురావస్తు శాఖ ఏఎస్‌ఐ ఆధ్వర్యంలో మేఘనాథ్ ప్రహరి నిర్వహణ, సంరక్షణ పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి సంరక్షణ కల్పిస్తామని శ్రీ మందిరం ప్రధాన పాలన అధికారి సీఏఓ డాక్టరు అరవింద కుమార్ పాఢి అభయం ఇచ్చారు.

సంరక్షణ పనులు ప్రారంభం

మేఘనాథ్ ప్రహరీ సంరక్షణ పనులు తక్షణమే ప్రారంభించారు.భారత పురావస్తు శాఖ ఈ పనుల్ని పర్యవేక్షిస్తుంది. సోమవారం నుంచి ఈ పనులు ప్రారంభించారు. ప్రధానంగా శ్రీ మందిరం లోపలి ప్రాకారం ప్రాంగణం మహా ప్రసాదాల విక్రయ కేంద్రం ఆనంద బజారు పరిసరాల్లో వినియోగించిన నీరు ప్రహరి గోడల్ని ప్రభావితం చేస్తున్నట్లు అధికార వర్గాలు ధ్రువీకరించారు. ఈ నేపథ్యంలో పనుల్ని చేపట్టారు. ఆనంద బజారు ప్రాంగణంలో చేతులు కడుగుకునే కేంద్రంలో మరమ్మతు, నిర్వహణ పనులతో సంరక్షణ కార్యకలాపాలకు శ్రీకారం చుట్టారు. వెలుపలి వైపు ప్రహరి గోడకు దన్నుగా బలమైన తాడులతో కట్టి ప్రాథమిక రక్షణ కల్పించారు. ప్రహరి గోడకు తాకిన నాచుని పూర్తిగా తొలగిస్తారు. మరమ్మతు పనులు పూర్తి కావడంతో మేఘనాథ్ ప్రహరి గోడ నలువైపులా రసాయన పూత పూయనున్నట్లు భారత పురావస్తు శాఖ ఏఎస్‌ఐ అధికార వర్గాలు తెలిపాయి.

ఆకట్టుకున్న విజ్ఞాన మేళా



విజ్ఞాన ప్రదర్శనలో విద్యార్థితో మాట్లాడుతున్న ఐఐసీ సాహు

రాయగడ: జిల్లాలోని గుణుపూర్‌లో ఉన్న డ్రీం ఇండియా విద్యాలయంలో సోమవారం విజ్ఞాన మేళా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుణుపూర్ ఆదర్శ పోలీస్ స్టేషన్ ఐఐసీ ఉత్తమ్ కుమార్ సాహు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటువంటి మేళాలు విద్యార్థుల మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడతాయని అన్నారు. విద్యార్థుల మేధా శక్తికి ఇటువంటి ప్రదర్శనలు నిర్వహించి వారిని ప్రోత్సాహించాలని ఆకాంక్షించారు. విద్యాలయం నిర్వాహక కమిటీ అధ్యక్షులు సంతోష్ కుమార్ గురు, కార్యదర్శి రాజేష్ కుమార్ పండ, డైరెక్టర్ లోక్‌నాథ్ మిశ్రా పాల్గొన్నారు. ప్రదర్శనలో చంద్రయాన్–2, వాయు కాలుష్యం, ఆహార భద్రత తదితర అంశాలపై విద్యార్థులు ప్రదర్శించిన యూనిట్లు ఆకట్టుకున్నాయి.

21 నుంచి వరి కొనుగోలు



మండీల్లో పోగైన వరి

భువనేశ్వర్: ఈ ఏడాది ఖరీఫ్ వరి కొనుగోలు ప్రక్రియ ఈ నెల 21వ తేదీ నుంచి ఆరంభం కానుంది. మంత్రి స్థాయి సమావేశం నిర్ణయం మేరకు ఈ సన్నాహాలు చేస్తున్నారు. ఈ నిర్ణయం ప్రకారం బర్‌గడ్ జిల్లా నుంచి వరి కొనుగోలు ప్రక్రియ ఆరంభిస్తారు. ఈ ఏడాది 80 లక్షల టన్నుల ఖరీఫ్ సీజను వరి కొనుగోలు లక్ష్యంగా నిర్ధారించారు.

పెరిగిన కనీస మద్దతు ధర

ఖరీఫ్ సీజను వరి క్వింటాలు కనీస మద్దతు ధర రూ.3,100గా మంత్రి మండలి ప్రకటించింది. దీనిలో రాష్ట్ర ప్రభుత్వం వాటా కింద క్వింటాలు వరి సాగు పెట్టుబడి కింద అదనంగా చెల్లించే రూ. 800 ఇమిడి ఉంది. వరి కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు ఆద్యంతం అధీకృత అధికారులు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తారు. 4 నుంచి 5 మండీలకు ఒక్కో ప్రత్యేక అధికారిని నియమిస్తారు. మండీల నుంచి ధాన్యం మిల్లుల వరకు సురక్షిత రవాణా కార్యకలాపాల్ని ఈ అధికారులు పరిశీలిస్తారు. పొరుగు రాష్ట్రాల నుంచి వరి చొరబాటు నివారణపైట్టి నిఘా ఉంటుందని ప్రకటించారు. సరిహద్దు ప్రాంతాల్లో చొరబాటుదారుల్ని అడ్డుకునేందుకు ప్రత్యేక పహరా బృందం పని చేస్తుంది.

ఉపాధ్యాయుడి అవతారమెత్తిన బీడీఓ



విద్యార్థులతో మాట్లాడుతున్న బీడీఓ హిమఛల్ మాఝి

మల్కన్‌గిరి: మల్కన్‌గిరి జిల్లా మత్తిలి సమితి బీడీవో హిమాచల్ మాఝి సోమవారం మత్తిలి సమితిలోని బల్డియాగూడ గిరిజన పాఠశాలను సందర్శించారు. అనంతరం ఉపాధ్యాయుడు అవతారమెత్తిన ఆయన విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రశ్నలు వేసి విద్యా ప్రగతిని తెలుసుకున్ననుర. ఆశ్రమంలో సౌకర్యాలపై ఆరా తీశారు. సమస్యలు ఏమైనా ఉంటే తెలియజేస్తే త్వరగా పరిష్కరిస్తామన్నారు. ఉపాధ్యాయులు పాఠాలు బోధించే సమయంలో అర్థంకాకపోతే మరోసారి అడిగి చెప్పించుకోవాలని సూచంచారు.

సమితి అధికారి ఇలా పాఠశాలకు వచ్చి పాఠాలు చెప్పడం ఆనందంగా ఉందని విద్యార్థులు, పాఠశాల సిబ్బంది అన్నారు.



తరగతి గదిలో పాఠాలు చెబుతున్న బీడీఓ హిమఛల్ మాఝి



పాఠశాల సిబ్బందితో బీడీఓ

బీజేడీ శ్రేణుల ధర్నా



మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న బీజేడీ శ్రేణులు

జయపురం: జయపురంలో చారిత్రక జగన్నాథ సాగర్ పునరుద్ధరణ పనుల్లో అవినీతి జరిగిందని బీజేడీ పార్టీ ఆరోపిస్తోంది. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం ముంగిట సోమవారం బీజేడీ నేత మాజీ మంత్రి రబినారాయణ నందో నేతృత్వంలో ఆ పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించాయి. ఈ సందర్భంగా సీఎం మోహన మఝి కి లేఖ పంపి ఆ లేఖ ప్రతులను మీడియాకు విడుదల చేశారు. సాగర్ పునరుద్ధరణ పనుల్లో పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని ఆరోపించారు. జయపురం ఎమ్మెల్యే తారాప్రసాద్ బాహిణీపతి సూచన మేరకు మున్సిపాలిటీ చైర్మన్ నరేంద్ర కుమార్ మహంతి, మున్సిపాలిటీ అధికారులు అవినీతికి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. నిబంధనలకు వ్యతిరేకంగా పనులు చేస్తూ కోట్లు కొట్టేస్తున్నారని ఆరోపించారు. దీనిపై విజిలెన్స్‌తో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో మాజీ మంత్రి రబినారాయణ నందో, బీజేడీ నేతలు మాజీ కౌన్సిలర్ బాలా రాయ్, అనూప్ కుమార్ పాత్రో, సుశాంత అధికారి, ప్రభీన్ ఖొర, అజిత్ నాయిక్, అశ్వనీ కుమార్ కులదీప్, ఎస్.కె.రాజు, సత్యదాస్ మహానందియ , మాజీ వైస్ చైర్మన్ సూర్యనారాయణ రథ్ తో పాటు బిజేడి కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

మల్కన్‌గిరి: మల్కన్‌గిరి జిల్లా చిత్రకొండ సమితి బస్టాండ్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు సోమవారం గుర్తించి చిత్రకొండ పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో ఐఐసీ ముకుందో మేల్క సిబ్బందితో వచ్చి పరిశీలించారు. మృతుడు ఈ ప్రాంతానికి చెందిన వ్యక్తి కాదని స్థానికులు పోలీసులకు తెలిపారు. దీంతో మృతదేహాన్ని మల్కన్‌గిరి ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

క్లుప్తంగా

బీజేడీ కార్యకర్తలకు దిశానిర్దేశం



సమావేశంలో ప్రసంగిస్తున్న జిల్లా బీజేడీ అధ్యక్షుడు మనాస్ మడ్కమి

మల్కన్‌గిరి: మల్కన్‌గిరి జిల్లా ఖోయిర్‌పూట్ సమితి హటపాధ (సంత) మైదానం వద్ద సోమవారం మల్కన్‌గిరి జిల్లా బీజేడీ అధ్యక్షుడు మనాస్‌మాడ్కమి అధ్యక్షతన పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. బీజేడీ హయాంలో జరిగిన అభివృద్ధి గురించి జనాలకు వివరించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మిప్రియ నాయిక్, ఖోయిర్‌పూట్ సమితి అధ్యక్షుడు సాధు హంతాల్, గోవిందపల్లి సర్పంచ్ శ్రీనివాస్ ముదిలి తదితరులు హాజరయ్యారు.

ఉపాధ్యాయుడు ఆదర్శం

- రక్తదానం చేసి విద్యార్థినికి ప్రాణభిక్ష పెట్టిన వైనం



రక్తదానం చేస్తున్న ఉపాధ్యాయుడు శ్యామ్‌సుందర్ బారిక్

మల్కన్‌గిరి: ఆపదలో ఉన్న విద్యార్థికి ఉపాధ్యాయుడే రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు. వివరాల్లోకి వెళితే.. మల్కన్‌గిరి జిల్లా మత్తిలి సమితి టిమ్స్‌పూట్ ఆశ్రమ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న మమాత మాడీ (12) కొద్ది రోజులుగా జ్వరంతో బాధపడుతోంది. సోమవారం తీవ్ర అస్వస్థతకు గురైంది. దీంతో సిబ్బంది మత్తిలి ఆరోగ్య కేంద్రంలో చేర్పించారు. అయితే తక్షణమే రక్తం ఎక్కించాలని..ఇక్కడ అందుబాటులో లేదని వైద్యులు తేల్చిచెప్పారు. బ్లడ్ బ్యాంకులో వాకాబు చేయగా రక్తం లేదన్నారు. దీంతో స్పందించిన ఉపాధ్యాయుడు మంగు ల్పో కిర్సనీ మరో ఆశ్రమ పాఠశాల ప్రధాన ఉపాధ్యయుడు శ్యామ్ సుందర్ బారిక్‌కు విషయాన్ని తెలియజేశారు. ఆయన స్పందించి మలల్కన్‌గిరి బ్లడ్ బ్యాంక్‌కు చేరుకొని బీ పాజిటివ్ రక్తాన్ని దానం చేశారు. దాన్ని విద్యార్థిని మమాత మాడీకి ఎక్కించారు. దీంతో ఆమెకు ప్రాణహాని తప్పింది. బిడ్డను కాపాడిన శ్యామ్ సుందర్‌కు విద్యార్థిని తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కొత్తూరు: మండలంలోని వసప కాలనీ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నివగాంకు చెందిన నూలు సింహాచలం(51) మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. మృతుడు సింహాచలం నివగాం నుంచి కొత్తూరుకు బైక్ మీద వస్తున్నాడు. అదే సమయంలో నివగాం నుంచి కొత్తూరు వైపు వస్తున్న ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లా దొంగల కొత్తూరుకు చెందిన మాల్లా నారాయణ వెనుక నుంచి వచ్చి సింహాచలంను ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో సింహాచలంకు తీవ్ర గాయాలు కావడంతో స్థానిక సీహెచ్‌సీకి తీసుకెళ్లారు. అక్కడ పరిశీలించిన వైద్యులు అప్పటకే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. అతడి మృతితో గ్రామంలో విషాదం అలముకుంది. మృతుడికి భార్య పద్మ, అఖిల్, నిఖిల్ ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నాటుసారా తయారీపై కఠిన చర్యలు



బెల్లం ఊటలు ధ్వంసం చేస్తున్న ఎక్సైజ్ సిబ్బంది

సోంపేట: నాటుసారా తయారు చేసినా, విక్రయించినా కఠిన చర్యలు తప్పవని ప్రొహిబిషన్, ఎక్సైజ్ సీఐ కె.బేబి హెచ్చరించారు. సోంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధి మందస మండలంలోని పలు గ్రామాల్లో సిబ్బంది సోమవారం నిర్వహించిన దాడుల్లో 960 లీటర్ల పులిసిన బెల్లం ఊటలు ధ్వంసం చేసినట్లు తెలియజేశారు. మద్యం షాపులు నిర్వహిస్తున్న లైసెన్సర్లు ప్రభుత్వ నిబంధనలు పాటించాలన్నారు. నిర్ణయించిన ధరలకు విక్రయించాలని, బెల్టు షాపులకు మందు ఇవ్వరాదని, షాపుల్లో లూజుగా మద్యం అమ్మవద్దని సూచించారు. దాడుల్లో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

కాన్ఫిడెన్షియల్ డీన్‌గా లోకేశ్వరి

ఎచ్చెర్ల క్యాంపస్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వ విద్యాలయం ఎగ్జామినేషన్స్ కాన్ఫిడెన్షియల్ డీన్‌గా డాక్టర్ ఎస్.లోకేశ్వరిని నియమిస్తూ రిజిస్ట్రార్ పి.సుజాత సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఉత్తర్వుల ప్రతిని వీసీ కె.ఆర్.రజిని అందజేశారు. దీంతో పాటు మరి కొన్ని నియామకాలు చేపట్టారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జి.రామకృష్ణను వర్సిటీ వెబ్‌సైట్ కో–ఆర్డినేటర్‌గా, కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ బి.ప్రకాష్‌బాబును స్వర్ణాంధ్ర–2047 కో–ఆర్డినేటర్‌గా, ఫిజిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎం.సుష్మారెడ్డిని మూక్స్ (మాసీవ్ ఓపెన్ ఆన్‌లైన్ కోర్సెస్) సమన్వయకర్తగా, ఇంజినీరింగ్ ఫిజిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎ.గణేష్‌బాబును స్వయం (స్టడీ వెబ్స్ ఆఫ్ యాక్టివ్ లెర్నింగ్ ఫర్ యంగ్ యాస్పిరింగ్ మైండ్స్) కో–ఆర్డినేటర్‌గా నియమించారు.

శివాలయాలు కిటకిట



రామలింగేశ్వర మందిరంలో క్యూకట్టిన భక్తులు

పర్లాకిమిడి: కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా స్థానిక రాజవీధిలోని పోడుగు కోవెలలోని శివాలయానికి భక్తులు పోటెత్తారు. రామసాగరం శ్రీరామలింగేశ్వర ఆలయం, సీతాసాగరం వద్ద మద్దువా మాధవ మందిరాలు భక్తులతో కిటకిటలాడాయి.

జయపురం: కార్తీక మాసం మొదటి సోమవారం జయపురంలోని అన్ని శివాలయాలు భక్తులతో పోటెత్తాయి.

రాయగడ: కార్తీక మాసం మొదటి సోమవారం నాడు పట్టణంలో గల శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక ప్రేమ్ పహాడ్ వద్ద గల శివమందిరంలో భక్తులు స్వామి అభిషేకాలకు బారులు తీరారు.



పర్లాకిమిడిలో పోడుగు కోవెలలో అభిషేకాలు



జయపురం: దైనిక బజారు రోడ్డులో హరకేశ్వర ఆలయంలో పూజలందుకుంటున్న శివుడు



రాయగడ: పూజలందుకుంటున్న శివుడు



రాయగడ: బారులు తీరిన భక్తులు



జయపురం: పోటెత్తిన భక్తులు



జయపురంలో చెట్టు వద్ద ఉన్న శివలింగానికి పూజలు చేస్తున్న భక్తులు



జయపురం: ఆలయంలో స్వామివారికి దీపారాధన చేస్తున్న భక్తులు

పీసీసీ కొత్త చీఫ్ ఎవరో..?

భువనేశ్వర్:

ఒడిశా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి కొత్త అధ్యక్షుని వేట కొనసాగుతోంది. గత 4 నెలలుగా ఈ పదవి ఖాళీగా ఉంది. ఎప్పటి లాగానే ఈసారి అధ్యక్ష పదవి కోసం పలువురు పోటీలో కొనసాగుతున్నారు. పార్టీ అధిష్టానం మేరకు పీసీసీ అధ్యక్షుని ఎంపిక కమిటి ప్రముఖుడు చరణ్ దాస్ మహంత్ సోమవారం రాష్ట్ర పర్యటనకు విచ్చేశారు.రాష్ట్ర కాంగ్రెస్ నాయకులతో ఆయన ముఖాముఖి సమావేశం అవుతున్నారు. ఎలాంటి ప్రలోభాలకు తలొగ్గకుండా క్షేత్ర స్థాయిలో అధ్యక్ష పదవి భర్తీ పట్ల నెలకొని ఉన్న వాస్తవ పరిస్థితిని సమీక్షించే దిశలో నాయకులు, ప్రముఖులు ఇతర వర్గాలతో సమావేశమై చర్చిస్తున్నట్లు పేర్కొన్నారు.

రాష్ట్రంలో దీటైన పార్టీగా పూర్వ వైభవం నడిపించగలిగే అభ్యర్థిని గాలిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ స్థితిగతుల పట్ల అధిష్టాన వర్గం సోనియా గాంధీ, ఖర్గే, రాహుల్ గాంధీ పూర్తి అవగాహన కలిగి ఉన్నారు. దక్షత కలిగిన నాయకునికి అధ్యక్ష పదవికి ఖరారు చేయాలనే యోచనతో ఈ బాధ్యత అప్పగించినట్లు చరణ్ దాస్ మహంత్ తెలిపారు. సీనియర్ నాయకులతో చర్చించిన



మాట్లాడుతున్న చరణ్ దాస్ మహంత్

మేరకు వారి అభిప్రాయాల్ని అధిష్టానానికి తెలియజేస్తారు. ఒడిశా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవికి అభ్యర్థి, ఎప్పుడు భర్తీ చేసే అంశాల్లో పార్టీ అధిష్టానందే తుది నిర్ణయంగా ప్రకటించారు. ఈ నెల 23వ తేదీ నాటికి సమగ్ర నివేదిక అధిష్టానానికి దాఖలు చేయనున్నారు.

రేసులో ప్రముఖులు

ఒడిశా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్ష పదవి కోసం పలువురు ప్రముఖులు రేసులో ఉన్నారు. ప్రధానంగా కటక్ బారాబటి నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే మహ్మద్ మొకీం ముందంజలో ఉండడం విశేషం. ఇటీవల ముగిసిన సార్వత్రిక ఎన్నికల్లో ఆయనకు టికెట్ నిరాకరించినా తన కుమార్తె సోఫియా ఫిరదాస్‌కు టికెటు సాధించడంతో విజేతగా నిలిపి అధిష్టానానికి అత్యంత చేరువ కాగలిగారు. ఈ పరిస్థితులు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష పదవి సాధించేందుకు అనుకూలిస్తాయనే ఊహాగానాలు బలంగా వ్యాపించి ఉన్నాయి. మొకీంకు కాలం కలిసి వస్తే తొలిసారి అధ్యక్ష పదవి చేపట్టే అవకాశం ఉంటుంది. మరో వైపు మాజీ అధ్యక్షుడు జయదేవ్ జెనా మరియు శ్రీకాంత జెనా అధిష్టానం ఆశీస్సుల కోసం చూస్తున్నారు.

ఏకాభిప్రాయమే ప్రామాణికం

రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్ష పదవి భర్తీ కోసం అభ్యర్థి ఎంపిక ఏకాభిప్రాయం ప్రామాణికంగా జరగాలని తారా ప్రసాద్ బాహినీపతి వంటి పలువురు సీనియర్ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. అధ్యక్ష అభ్యర్థి ఎంపిక కమిటి అధ్యక్షుడు చరణ్ దాస్ మహంత్ సమక్షంలో పార్టీ అభ్యర్థులు తమ వ్యక్తిగత అభిప్రాయాల్ని వ్యక్తీకరిస్తారు. వీటి ఆధారంగా సంప్రదింపులు జరిపి పార్టీ అధిష్టానానికి అనుకూలించే అభ్యర్థిని ఖరారు చేస్తారని తారా ప్రసాద్ బాహినీపతి గట్టి నమ్మకం వ్యక్తం చేశారు. అధిష్టానం నిర్ణయంతో ఏకీభవించి కొత్త అధ్యక్షునికి పూర్తి మద్దతు అందజేస్తామని యువతరం నాయకులు గట్టి భరోసా ప్రకటించారు.

ఆకలి పీడితులకు పరామర్శ



విపక్ష బీజేడీ ప్రతినిధి బృందం ఎస్సీబీ సందర్శన

భువనేశ్వర్: కంధమల్ జిల్లా దారింగిబాడి మండలం మండిపాంకా గ్రామంలో మామిడి బద్దల కాలుష్య కాటుకు గురైన బాధితులకు పరామర్శించేందుకు ఉభయ అధికార, విపక్ష ప్రముఖులు కటక్ ఎస్సీబీ వైద్య బోధన ఆస్పత్రిని సోమవారం సందర్శించారు. వీరిలో రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టరు ముఖేష్ మహాలింగ్ ఉన్నారు. యువజన నాయకుడు వ్యోమకేశ రాయ్ ఆధ్వర్యంలో విపక్ష బిజూ జనతా దళ్ ప్రతినిధి బృందం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుల బాగోగుల్ని సంప్రదించింది. టున్ని మాఝి, జిత్తా మాఝి అనే ఇరువురు మహిళలు ఈ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరివురికి నాణ్యమైన ఉన్నత స్థాయి చికిత్స అందించి కోలుకునేలా చేయాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సూచించారు. కంధమల్ జిల్లా దారింగిబాడి మండలంలో మామిడి బద్దలతో పొట్ట నింపుకునే ప్రయత్నం కొంత మంది ప్రాణాల్ని



ఆరోగ్య శాఖ మంత్రి పరామర్శ

పొట్టన బెట్టుకుంది. మరికొంత మందిని అనారోగ్యం పాలు చేసింది. వీరిలో 2 మంది పరిస్థితి విషమించడంతో కటక్ ఎస్సీబీ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటనపై నిజ నిర్ధారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టలేదని బీజేడీ నాయకుడు వ్యోమకేశ రాయ్ వ్యాఖ్యానించారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

శ్రీకాకుళం పాతబస్టాండ్: గత ప్రభుత్వంలో మద్యం షాపుల్లో పనిచేసినవారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ నాయకులు కోరారు. ఈ మేరకు జెడ్పీ కార్యాలయంలో మీకోసం కార్యక్రమం వద్ద సోమవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి, ఆ సంఘ గౌరవ అధ్యక్షుడు చాపర వెంకటరమణ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నూతన మద్యం పాలసీ పేరిట మద్యం షాపులను ప్రైవేటీకరణ చేయడం జరిగిందన్నారు. దీంతో సుమారు 15,000 మంది ఉద్యోగాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వీరందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే బకాయి పడ్డ జీతాలు, బోనస్‌లు కూడా చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు డోల శంకరరావు, ఏఐటీయూసీ నాయకులు చిక్కాల గోవిందరావు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుడు అదృశ్యం

సారవకోట: మండలంలోని తొగిరి గ్రామానికి చెందిన సడగాన సింహాచలం అనే వృద్ధుడు గత మూడు రోజు ల నుంచి కనిపించడం లేదని అతని కుమారుడు శ్రీనివాసరావు సారవకోట పోలీసుస్టేషన్‌లో సోమవారం ఫిర్యాదు చేశారు. ఈనెల 2వ తేదీన ఆస్పత్రికి వెళ్లి వస్తానని చెప్పి, ఇప్పటివరకు ఇంటికి రాలేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాశీనగర్‌లో బీజేడీ జనసంపర్క పాదయాత్ర



కె.సీతాపురం హనుమాన్ జంక్షన్ నుంచి ప్రారంభమైన పాదయాత్రలో బీజేడీ శ్రేణులు

పర్లాకిమిడి:

కాశీనగర్ సమితి కె.సీతాపురం గ్రామంలో సోమవారం బీజేడీ శ్రేణులు జనసంపర్క పాదయాత్ర చేపట్టారు. పాదయాత్రలో ఎమ్మెల్యే రూపేష్ పాణిగ్రామి పాల్గొని మాట్లాడారు. అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఇంతవరకూ నిలబెట్టుకోలేకపోయిందన్నారు. సుభద్ర పథకం జిల్లాలో చాలామందికి ఇంతవరకూ అందలేదని విమర్శించారు. ఈ పాదయాత్ర



ఇస్తల గ్రామంలో బీజేడీ జనసంపర్క పాదయాత్ర

కె.సీతాపురం హనుమాన్ మందిరం జంక్షన్ నుంచి ప్రారంభమై ఇస్తల, హడ్డుభంగి, కిడిగాం, బూదర, గోరిబంద వరకూ సాగింది. సోమవారంతో బీజేపీ పార్టీ నాయకులు చేపట్టిన పాదయాత్రను ముగిచారు. పాదయత్రలో బిజేడీ పార్టీ జిల్లా అధ్యక్షులు జగబంధు దాస్, జిల్లా పరిషత్ అధ్యక్షులు గవర తిరుపతిరావు, పురపాలక సంఘం చైర్మన్ నిర్మలా శెఠి, బీజేడీ రాష్ట్ర సాధారణ కార్యదర్శి బసంత్ దాస్, ప్రదీప్ నాయక్, గుమ్మ సమితి అధ్యక్షులు ఎస్.వీ రాజు, కాశీనగర్ సమితి అధ్యక్షురాలు బల్ల శాయమ్మ, మాజీ ఎమ్మెల్యే కెంగం సూర్యారావు, సర్పంచులు, సమితి సభ్యులు పాల్గొన్నారు.

ఉత్కళ పాత్రికేయుల నూతన కార్యవర్గం

రాయగడ: ఉత్కళ పాత్రికేయుల సంఘం రాయగడ శాఖకు నూతన కార్యవర్గం ఏర్పాటయ్యింది. స్థానిక గాయత్రీనగర్ సమీపంలోని నాగరిక కార్యాలయంలో ఈ మేరకు సోమవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులంతా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా రెండోసారి సురేష్ దాస్ నియమితులవ్వగా ఉపాధ్యక్షులుగా సింహాచల్ పండ, కార్యదర్శిగా రాజీవ్ పండ, సహ కార్యదర్శిగా గణేష్ పాత్రో, కోశాధికారిగా సుకాంత్ ప్రధాన్, కార్యవర్గ సభ్యులుగా మనోరంజన్ దొలాయి, నందకిశోర్ పట్నాయక్, రాజేష్ మహంతి నియమితులయ్యారు. పాత్రికేయుల సమస్యలనుచి ప్రభుత్వ దృష్టికి పరిష్కరానికి కృషి చేస్తామని అధ్యక్షులు దా



నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న సంతోష్ కుమార్ పాణిగ్రాహి

స్ అన్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర శాఖ కార్యవర్గ సభ్యులు సంతోష్ కుమార్ పాణిగ్రాహి, రాజీవ్ లోచన్ దాస్ పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలి

జయపురం: రాష్ట్రంలోని 391 కళాశాలలకు నిధులు మంజూరు చేయాలని కొరాపుట్ జిల్లా సమితి స్థాయి ఉపాధ్యాయ ఉద్యోగుల సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో కొరాపుట్ జిల్లా సమితి స్థాయి ఉపాధ్యాయ ఉద్యోగుల సంఘం అత్యవసర సమావేశం నిర్వహించారు. రాష్ట్ర సంఘం అధ్యక్షుడు అశ్వినీకుమార్ మెహర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమితిలలో గల కళాశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రస్థావించారు. సమస్యల పరిష్కారాని సమైఖ్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ఉన్నత విద్యా విభాగం ప్రతిపాదించిన సహాయక నిధి ఫైల్ మూలన పడి ఉందని ఆరోపించారు. వెంటనే ప్రభుత్వం ఆ ఫైల్‌ను ఆర్థిక విభాగానికి పంపి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర సంఘం కార్య



మాట్లాడుతున్న రాష్ట్ర సంఘం అధ్యక్షుడు అశ్వినీకుమార్ మెహర

నిర్వాహక అధ్యక్షుడు శ్రీకాంత వల్లభ సామంత, ఉపాధ్యక్షులు డాక్టర్ సి.హెచ్.సుధాకర్, డాక్టర్ ప్రదీప్‌కుమార్ స్వైయ్, నవరంగపూర్ జిల్లా సంఘం అధ్యక్షుడు శివ పట్నాయిక్, కొరాపుట్ జిల్లా అధ్యక్షులు వైజయంతి సామల్, మల్కనగిరి జిల్లా అధ్యక్షుడు గౌరీశంకర బెహర, కలహండి జిల్లా సంఘ అధ్యక్షుడు బంకిమ్, రాయగడ జిల్లా సంఘ అధ్యక్షులు సుజాత దాస్ తదితరులు పాల్గొన్నారు.

‘ఇల్లే విద్యాలయం’



హాజరైన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు

జయపురం: జయపురం సబ్‌డివిజన్ బొయిపరిగుడ సరస్వతీ శిశు విద్యా మందిరంలో సోమవారం ‘ఇల్లే విద్యాలయం’ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధాన ఆచార్యులు సదానంద అధికారి ఈ కార్యక్రమం ప్రాధాన్యతను వివరించారు. పాఠశాలలో కంటే ఇంటిలోనే క్రమశిక్షణతో పెంచాలని, అక్షరాభ్యాసం చేయించాలని తల్లిదండ్రలకు సూచించారు. కొంతమంది తల్లిదండ్రులు పిల్లలను పెంచటంలో సమస్యలు ఎదుర్కొంటున్నారని, అటువంటివారు ఎలా వ్యవహరించాలో, ఉత్తములుగా ఎలా తీర్చిదిద్దాలో వివరించారు. రానున్న విద్యా సంవత్సరంలో నూతన విద్యావిధానం అమలు కానుందన్నారు.

సరస్వతీశిశు విద్యా మందిర పరిచాలన కమిటీ కార్యదర్శి మురళీధర్ బొరాడి మాట్లాడుతూ మన ఇంటిలో కుటుంబ సభ్యుల ప్రవర్తన పిల్లలపై ప్రభావం చూపుతోందన్నారు. కుటుంబసభ్యులే పిల్లలకు మార్గదర్శకులుగా ఉండాలని, అప్పుడే ఇల్లు కూడా పాఠశాల అవుతుందన్నా రు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైలు నుంచి జారిపడి వ్యక్తికి గాయాలు

జి.సిగడాం: మండలంలోని నర్సింహపురం – జి.సిగడాం గ్రామాల మధ్యలో ట్రాక్‌పై సోమవారం రైలు నుంచి జారిపడి ఒక వ్యక్తి గాయాలు పాలయ్యాడు. జారిపడిన వ్యక్తిని ట్రాక్‌మెన్ చూసి 108 వాహనానికి సమాచారం అందించారు. అంబులెన్స్ వెళ్లేందుకు రహదారి సౌకర్యం లేకపోవడంతో సుమారు 3 కి.మీ గాయపడిన వ్యక్తిని మోసుకెళ్లారు. అక్కడ నుంచి శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రుడు ఒడిశా రాష్ట్రం గంజాం జిల్లాకు చెందిన హెన్నాగౌడ్‌గా పేర్కొన్నారు. రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాదవశాత్తు యువకుడు మృతి

ఎల్.ఎన్.పేట: మండలంలోని పెద్ద కొల్లివలస పునరావాస కాలనీ వద్ద ఉన్న శ్రీదమయంతి రైస్‌మిల్లు పైకప్పు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి హిరమండలం మండల కేంద్రానికి చెందిన సాహుకారి వెంకటరమణ (28) అక్కడికక్కడే మృతి చెందారు. మరో వ్యక్తి ఎల్.ఎన్.పేట మండలం చింతలబడవంజ గ్రామానికి చెందిన కురిటి నాయుడు గాయపడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. పెద్ద కొల్లివలస వద్దనున్న శ్రీదమయంతి రైస్ మిల్లుకు సోలార్ సిస్టం ప్యానెళ్ల ఏర్పాటు చేసేందుకు అవసరయ్యే కొలతలు తీసుకునేందుకు, హిరమండలానికి చెందిన సోలార్ టెక్నీషియన్లు ముగ్గురు వచ్చారు. వీరు సోలార్ ప్యానళ్ల ఏర్పాటు చేసేందుకు గానూ రైస్‌మిల్లు గిడ్డింగి పైకప్పు (సిమ్మెంటు రేకులు) మీదకు ఎక్కి కొలతలు వేస్తున్నారు. ఈ సమయంలో వీరు నిల్చున్న రేకు విరిగిపోయింది. దీంతో ఆదే రేకుపై ఉన్న సాహుకారి వెంకటరమణ కిందకు జారిపడిపో



వెంకటరమణ మృతదేహం

యాడు. ఆయనతో పాటు పక్కనే ఉన్న కురిటి నాయుడు కూడా జారిపడిపోయాడు. జారిపడిపోయిన ఇద్దరులో వెంకటరమణ అక్కడికక్కడే మృతి చెందాడు. కురిటి నాయుడుకి గాయాలయ్యాయి. దీంతో అతడిని మిల్లు కళాసీలు ఆటోలో హిరమండలం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. నడుము వెన్నెముక విరిగిపోయిందని గుర్తించిన డాక్టర్లు నాయుడుని మెరుగైన చికిత్స కోసం శ్రీకాకుళం ఆస్పత్రికి తరలించారు.

క్లుప్తంగా

చెరువులో పడి వ్యక్తి మృతి


కమలేష్ సింగ్ మృతదేహం

రేగిడి: మండలంలోని గుళ్లపాడు గ్రామ సమీపంలో గల వీరసాగరం చెరువులో పడి ఓ యువకుడు సోమవారం మృతిచెందినట్లు ఎస్సై పి.నీలావతి తెలిపారు. మృతుడిని బీహార్ రాష్ట్రంలోని శౌర్య గ్రామానికి చెందిన కమలేష్ సింగ్(27) గా గుర్తించామని పేర్కొన్నారు. కమలేష్ సింగ్ మండలంలోని ఓ కర్మాగారంలో కలాసీగా పనిచేస్తూ..నిత్యం మద్యం తాగుతూ ఉంటాడని, చెరువుగట్టుపై నడుస్తూ వెళ్తుండగా, అదుపుతప్పి పడిపోయినట్లు అనుమానిస్తున్నామని చెప్పారు. స్థానికులు గమనించి చెరువులోనుంచి బయటకు తీసే సమయానికే మృతిచెందినట్లు వివరించారు. ఈ మేరకు కేసు నమోదుచేసి, దర్యాప్తుచేస్తున్నామని, పోస్ట్‌మార్టం నిమిత్తం రాజాం ఏరియా ఆస్పత్రికి మృతదేహాన్ని తరలించామని వెల్లడించారు

స్కూల్ గేమ్స్ జట్ల ఎంపిక రేపు

విజయనగరం: రాష్ట్రస్థాయిలో జరగనున్న అండర్-19 స్కూల్‌గేమ్స్‌లో పాల్గొనబోయే జిల్లా క్రీడాకారుల ఎంపికలు ఈనెల 6వ తేదీన నిర్వహించనున్నట్లు అండర్-19 స్కూల్ గేమ్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పీవీఎల్ఎన్ కృష్ణ సోమవారం తెలిపారు. ఆ రోజు ఉదయం 10 గంటలకు బాడంగి మండలకేంద్రంలోని ఏపీఎస్‌డబ్ల్యూఆర్ జూనియర్ కళాశాలలో బాల,బాలికలకు టెన్నికాయిట్ క్రీడాంశంలోను, అలాగే అదే మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బేస్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తామన్నారు. అదే రోజున ఎస్.కోట మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్‌బ్యాడ్మింటన్ క్రీడాకారుల ఎంపికలు జరుగుతాయని పేర్కొన్నారు. జిల్లా జట్ల ఎంపిక పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు త్వరలో రాష్ట్రస్థాయిలో జరగనున్న ఆయా పోటీల్లో విజయనగరం జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహిస్తారని స్పష్టం చేశారు. ఎంపిక పోటీల్లో 19 సంవత్సరాలలోపు వయస్సు గల విద్యార్థులు పాల్గొనవచ్చని, మరిన్ని వివరాలకు ఫోన్ 9885111375 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

అంతర్ వర్సిటీల పోటీలకు జీఎంఆర్ ఐటీ విద్యార్థులు


పి.మణికంఠ


పి.లక్ష్మీపతిరాజు

రాజాం సిటీ: స్థానిక జీఎంఆర్ ఐటీ విద్యార్థులు అంతర్ విశ్వవిద్యాలయాల తైక్వాండో పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సీఎల్‌వీఆర్‌ఎస్‌వీ ప్రసాద్ సోమవారం తెలిపారు. ఈ పోటీలు ఈ నెల 6 నుంచి 9 వరకు అమృతసర్‌లోని గురునానక్‌దేవ్ యూనివర్సిటీలో జరగనున్నాయన్నారు. జేఎన్‌టీయూజీవీ తరఫున తమ కళాశాలకు చెందిన పి.మణికంఠ (63 కేజీల విభాగం), పి.లక్ష్మీపతిరాజు (65 కేజీల విభాగం)లు ఎంపికయ్యారని చెప్పారు. ఆ విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ జె.గిరీష్, స్టూడెంట్స్ డీన్ డాక్టర్ వి.రాంబాబు, పీడీ బీహెచ్ అరుణ్‌కుమార్, ఇతర విద్యార్థులు అభినందించారు.

జాతీయ క్రీడల్లో పతకాలు సాధించాలి

- ఐటీడీఏ పీఓ అశుతోష్ శ్రీవాస్తవ


అరిక చరణ్‌ను అభినందిస్తున్న ఐటీడీఏ పీఓ అశుతోష్ శ్రీవాస్తవ

పార్వతీపురంటౌన్: పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని క్రీడాకారులకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని, జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి అసుతోశ్ శ్రీవాస్తవ పిలుపునిచ్చారు. ఈ మేరకు జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులను సోమవారం ఆయన తన చాంబర్‌లో అభినందించారు. గుమ్మలక్ష్మీపురం మండలం కొత్తగూడ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థి అరిక అభిచందు జమ్ముకశ్మీర్‌లో జరిగే ఫెన్సింగ్ పోటీలకు, అదే పాఠశాలలో చదువుతున్న అరిక చరణ్ ఛత్తీస్‌గఢ్‌లో జరగనున్న జాతీయ హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపిక కావడం పట్ల ఈ సందర్భంగా పీఓ హర్షం వ్యక్తం చేశారు. గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని, ఇందుకు అవసరమైన సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. జాతీయస్థాయికి వెళ్లే ఈ క్రీడాకారులకు అవసరమైన సామగ్రిని ఐటీడీఏ నుంచి సమకూరుస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పీడీలు నిమ్మల మాధవరావు, భోగేష్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

కచ్చితంగా.. మోడల్ కోడ్ అమలు చేయాలి

- కలెక్టర్ అంబేడ్కర్
- ఉమ్మడి జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్


వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్

విజయనగరం అర్బన్: ఉమ్మడి విజయనగరం జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోరారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులంతా అప్రమత్తంగా విధులను నిర్వహించాలని, నిబంధనలను తు,చ తప్పకుండా పాటించాలని ఆదేశించారు. స్థానిక సంస్థల శాసన మండలి స్థానానికి సంబంధించి, ఉమ్మడి విజయనగరం జిల్లా తహసీల్దార్లు, ఎంపీడీవోలు, పోలీసు అధికారులతో కలెక్టర్ అంబేడ్కర్, ఎస్పీ వకుల్ జిందాల్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తొలుత ఎన్నికల ప్రక్రియను, షెడ్యూల్‌ను కలెక్టర్ వివరించారు. విజయనగరం జిల్లాలో 402 ఓట్లు, పార్వతీపురం జిల్లాలో 325, మొత్తం 727 ఓట్లు ఉన్నాయని తెలిపారు. 8వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించి, తుది ఓటర్ల జాబితాను ఈనెల 10వ తేదీన ప్రకటిస్తామని చెప్పారు. గతంలో మాదిరిగానే విజయనగరం ఆర్డీవో కార్యాలయంలో, పార్వతీపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని, ఉమ్మడి జిల్లాలో ఎన్నికల కోడ్‌ను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. మోడల్ కోడ్ అమలు చేయడానికి పాత ఉమ్మడి జిల్లా పరిధిలో ప్రతి మండలానికి తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీవో, ఎస్‌హెచ్‌ఓ, వీడియోగ్రాఫర్‌తో ఒక ఎంసీసీ బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ఫ్లయింగ్ స్క్వాడ్, ఒక ఎస్ఎస్‌టి బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండి విధులను నిర్వహించాలని సూచించారు. సాధారణ ఎన్నికల తరహాలోనే ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎస్పీ వకుల్ జిందాల్ మాట్లాడుతూ మోడల్ కోడ్‌ను పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. రాజకీయ పార్టీలు, నాయకులు నిర్వహించే సమావేశాల్లో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ఎవరూ పాల్గొనకూడదని తేల్చిచెప్పారు. రాజకీయ పార్టీలు, వ్యక్తులకు సంబంధించిన ఫెక్సీలు, పోస్టర్లను తక్షణమే తొలగించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ నాయకుల చిత్రపటాలను తొలగించాలని చెప్పారు. తనిఖీలు, సోదాలు చేసేటప్పుడు తప్పనిసరిగా వీడియో రికార్డింగ్ చేయాలన్నారు. సున్నిత ప్రదేశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, బైండోవర్ కేసులు నమోదు చేయాలని, లైసెన్స్‌డ్ ఆయుధాలను స్వాధీనం చేసుకోవాలని కోరారు. ర్యాలీలు, ప్రదర్శనలకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఎస్పీ స్పష్టం చేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జేసి సేతు మాధవన్ మాట్లాడుతూ ఇప్పటికే ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైందని నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎన్నిక నిర్వహణ, ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టేందుకు అధికారులకు, సిబ్బందికి శిక్షణ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులుగా రెండు జిల్లాల రెవెన్యూ అధికారులను నియమించినట్లు జేసీ వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్, శ్యామ్‌ప్రసాద్, ఎస్పీ మాధవరెడ్డిలు తమ జిల్లాలో ఎన్నికల నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లను, ఎన్నికల కోడ్ అమలుకు తీసుకున్న చర్యలను వివరించారు. కార్యక్రమంలో డీఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, జెడ్పీ సీఈఓ బీవీ సత్యనారాయణ, డీపీఓ టి.వెంకటేశ్వరరావు, ఉమ్మడి జిల్లాకు చెందిన తహసీల్దార్లు, ఎంపీడీఓలు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు


అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

- అధికారులతో కలెక్టర్ సమీక్ష


వినతులు స్వీకరిస్తున్న అధికారులు

పార్వతీపురం: ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన అర్జీలపై అధికారులు తక్షణమే స్పందించాలని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ మేరకు సోమవారం ఉదయం ఆయన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంపై అన్ని శాఖల అధిపతులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. జిల్లాలో తక్కువగా అర్జీలు అందుతున్నప్పటికీ కొందరు అధికారుల నిర్లక్ష్యం వల్ల జిల్లాకు చెడ్డ పేరు వచ్చే ఆస్కారం ఉందని అసహనం వెలిబుచ్చారు. వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలించి, సకాలంలో నాణ్యమైన పరిష్కారం చూపాలని సూచించారు. సమస్యపై తీసుకున్న చర్యలతో అర్జీదారు సంతృప్తి చెందాలని, అర్జీ మళ్లీ ఓపెన్ అయ్యే పరిస్థితి ఉండరాదని తేల్చిచెప్పారు. శిక్షణ పూర్తిచేసుకున్నప్పటికీ అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపని శాఖాధిపతులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి అర్జీ పరిష్కారానికి సంబంధించిన ఫొటోలను అప్‌లోడ్ చేయాలని, సామరస్య పరిష్కారం దిశగా అర్జీలు పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ హితవు పలికారు. భవిష్యత్‌లో అర్జీలు పెండింగ్ ఉండరాదని తేల్చి చెప్పారు. సమావేశంలో సబ్‌కలెక్టర్ అశుతోశ్ శ్రీ వాత్సవ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఐటీడీఏ గ్రీవెన్స్‌సెల్‌కు 10 వినతులు

సీతంపేట: స్థానిక ఐటీడీఏలోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 10 మంది గిరిజనులు తమ సమస్యలపై వినతులు సమర్పించారు. కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని జన్నోడుగూడకు చెందిన మోహన్‌రావు కోరారు. రేషన్‌కార్డు ఇప్పించాలని పెద్దగూడకు చెందిన కన్నమ్మ, వ్యవసాయ బోరు మోటారు సమస్య పరిష్కరించాలని భామిని మండలంలోని దిమ్మిడిజోల గిరిజనులు వినతిపత్రాలు అందజేశారు. అలాగే కొండపోడు పట్టా ఇప్పించాలని హిరమండలానికి చెందిన బాలెమ్మ కోరింది. కార్యక్రమంలో పీహెచ్‌వో ఎస్‌వీ గణేష్, ట్రైబల్ వెల్ఫేర్ డీఈ సింహాచలం, డిప్యూటీ ఈవో వీ.నారాయుడు తదితరులు పాల్గొన్నారు.

సౌత్ జోన్ కబడ్డీ పోటీలకు ధనలక్ష్మి


ధనలక్ష్మి, శివానీలను అభినందిస్తున్న సత్యసాయి కళాశాల యాజమాన్యం

పాలకొండ రూరల్: స్థానిక సత్యసాయి డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం బీఎస్సీ చదువుతున్న బెహరా ధనలక్ష్మి కబడ్డీ క్రీడలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి సౌత్‌జోన్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల నిర్వాహకుడు బి.లక్ష్మీనారాయణ తెలిపారు. తమ కళాశాల విద్యార్థిని ఇటీవల శ్రీకాకుళంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహించిన పోటీల్లో తలపడి సౌత్ జోన్ క్రీడలకు ఎంపికైనట్లు చెప్పారు. ఈ నెల 26న చెన్నైలో సౌత్‌జోన్ పోటీలు జరుగుతాయన్నారు. అలాగే తమ కళాశాలకే చెందిన మరో విద్యార్థిని జూక శివాని అండర్-19 అథ్లెటిక్స్ విభాగంలో రాష్ట్రస్థాయి 400 మీటర్ల పరుగుపందెంలో రాణించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై నట్లు తెలిపారు. ఆ విద్యార్థినులను కళాశాల నిర్వాహకులు, ప్రిన్సిపాల్, సహచర అధ్యాపక సిబ్బంది సోమవారం అభినందించారు. కార్యక్రమంలో డీపీ రమణ, ఎ.శ్రీనివాసరావు, పీడీ కాయల రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

బైక్ అదుపుతప్పి యువకుడి మృతి

శృంగవరపుకోట: విశాఖపట్నంలోని కంచరపాలెం ప్రాంతానికి చెందిన గూడి ఉదయ్‌కుమార్ (23) ఎస్.కోట మండలంలోని శిరికి రిసార్ట్ వద్ద బైక్ అదుపుతప్పి ప్రమాదానికి గురై మృతిచెందాడు. ఈ సంఘటనపై పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. తన స్నేహితుడు యల్లబిల్లి ధనుంజయ్‌తో కలిసి ఉదయ్‌కుమార్ ఈ నెల 2వ తేదీన బైక్‌పై అరకు వెళ్లాడు. వారిద్దరూ తిరిగి 3వ తేదీన అరకు నుంచి విశాఖ వస్తుండగా అర్ధరాత్రి 1గంట సమయంలో శిరికి రిసార్ట్ జంక్షన్‌కు వచ్చే సరికి కుక్క అడ్డంగా రావడంతో, బైక్ అదుపు తప్పింది. దీంతో జరిగిన ప్రమాదంలో రోడ్డుపై పడిపోయిన ఉదయ్‌కుమార్ తలకు తీవ్రగాయం కావడంతో ఘటనా స్థలంలోనే మృతిచెందాడు. స్నేహితుడు ధనుంజయ్‌కు ఈ ప్రమాదంలో కాలు విరిగిపోవడంతో విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్నాడు. మృతుడి మేనమామ బోరి సుధాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.కోట ఎస్సై సి.హెచ్.గంగరాజు తెలిపారు.

గుంపలో భక్తుల రద్దీ

- కొరవడిన పోలీసుల బందోబస్తు, పర్యవేక్షణ
- క్యూలో ఇబ్బందులు పడిన మహిళలు


గుంప సోమేశ్వర ఆలయంలో పూజలు అందుకుంటున్న శివలింగం

కొమరాడ: కార్తీకమాసంలో మొదటి సోమవారం కావడంతో ఉత్తరాంధ్ర ప్రసిద్ధి చెందిన కొమరాడ మండలంలోని శ్రీ గుంపసోమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించేందుకు భక్తులు తెలవారు జామునే ఆల యానికి తరలివచ్చారు. నాగావళి, జంఝావతి నదుల సంగమంలో బలరాముడు ప్రతిష్ఠించిన శివాలయం ఇది కావడంతో నదిస్నానం చేసి సోమేశ్వరుని దర్శించుకుంటే కాశీ వెళ్లినంత పుణ్యం లభిస్తుందని ఈ ప్రాంత భక్తుల నమ్మకం. ఇంత పవిత్రమైన ఆలయంలో పర్యవేక్షణ కొరవడిన కారణంగా ఆలయానికి తరలివచ్చిన మహిళాభక్తులు క్యూలో ఇబ్బందులు పడ్డారు. అంత రద్దీ ఉండే ఆలయం వద్ద పోలీస్ సిబ్బంది లేకపోవడంతో పాటు కార్తీక మొదటి సోమవారం కావడంతో శివుని దర్శనార్థం భక్తులు కిటకిటలాడడంతో అవస్థలు తప్పలేదు. లైన్‌లో వేచి ఉన్న భక్తులు విసిగిపోయి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా దేవాదాయ శాఖ అధికారులు, ఉన్నతాధికారులు దృష్టిసారించి భక్తుల దర్శనానికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

జీవో నంబర్ 3ను పునరుద్ధరించాలి

- గిరిజన జేఏసీ శాంతియుత ర్యాలీ


శాంతియుత ర్యాలీ చేస్తున్న గిరిజనులు


బస్టాండ్ వద్ద మానవహారం నిర్మించిన దృశ్యం

సీతంపేట: షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగ నియామకాల్లో స్థానికులకు శతశాతం రిజర్వేషన్ కల్పించే జీవో నంబర్ 3ను ప్రభుత్వం పునరుద్ధరించాలని గిరిజన సంఘాల జేఏసీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సీతంపేటలో సోమవారం గిరిజన సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో గిరిజనులకు న్యాయంచేయాలని కోరుతూ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. స్థానిక హైస్కూల్ మైదానం నుంచి ఐటీడీఏ వరకు ర్యాలీ సాగిన అనంతరం బస్టాప్ వద్ద గిరిజనులు మానవహారంగా రూపొందారు. ఆదివాసీ జేఏసీ సభ్యుడు బి.శ్రీనివాసరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవో నంబర్ 3 అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉన్నందున దాని స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే నూతన చట్టం చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం గిరిజనుల ఆవేదనను అర్థం చేసుకుని తమ హక్కులను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఐటీడీఏలో వందశాతం పోస్టులు గిరిజనులకు కేటాయించాలి. ఖాళీ పోస్టులను గిరిజన నిరుద్యోగులతో భర్తీ చేయాలి. గిరిజనులకు ప్రత్యేక డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి. అలాగే ట్రైబల్ అడ్వయిజరీ కమిటీ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న గిరిజన శాఖ మంత్రి రాష్ట్రపతి ఆమోదం తీసుకుని గవర్నర్ నోటిఫికేషన్ ద్వారా షెడ్యూల్డ్ ప్రాంత ఆదివాసీ ఉద్యోగ నియామక చట్టం జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరుతూ ఐటీడీఏ అధికారులకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు కె.ధర్మారావు, బి.ఉమామహేశ్వరరావు, రామ్మోహన్‌రావు, రవి, ప్రమోద్, రామారావు, జాన్ సింహాచలం, మోహన్ పాల్, చిరంజీవి, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పీఎం యశస్వి పథకం గడువు పొడిగింపు

పార్వతీపురంటౌన్: పీఎం.యశస్వి పథకం గడువును ఈ నెల 15వ తేదీ వరకు పొడిగించినట్లు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖాధికారి ఎస్.కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి 9,10 తరగతులు, ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న బీసీ, ఈబీసీ, సంచార జాతుల కులాలకు చెందిన విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం యశస్వి పథకం కింద ఉపకారవేతనాలు పొందేందుకు అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామని పేర్కొన్నారు. దరఖాస్తు చేసేందుకు గడువు అక్టోబర్‌లోనే గడువు ముగిసిందని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఈ పథకం గడువును ఈనెల 15 వరకు పొడిగించామని, అర్హత కలిగిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు హెచ్‌టీటీపీఎస్://వెట్.ఎన్‌టీఏ.ఏసీ.ఇన్ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని ప్రకటనలో స్పష్టం చేశారు.

కొనసాగుతున్న విలువిద్య పోటీలు


విలువిద్య క్రీడా పోటీలో పాల్గొన్న క్రీడాకారులు

సీతానగరం: మండలంలోని జోగింపేట డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విద్యాలయ ప్రాంగణంలో జిల్లా విద్యాశాఖ అధికారి తిరుపతినాయుడు ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లా స్కూల్‌గేమ్స్ విలువిద్య క్రీడల పోటీలు రెండోరోజూ కొనసాగాయి. రాష్ట్రస్థాయి పోటీలకు పదమూడు జిల్లాల నుంచి హాజరైన అండర్ 14, 17,19 విభాగాల బాలురు, బాలికల మధ్య విలువిద్య పోటీలు మంగళవారం జరగనున్నాయి. విలువిద్య రాష్ట్ర పరిశీలకుడు ఎన్.వి.రమణ ఈ సందర్భంగా మాట్లాడుతూ విలువిద్య స్కూల్‌గేమ్స్ రాష్ట్రస్థాయి పోటీలు పార్వతీపురం మన్యం జిల్లాలో నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈఓ రాజ్ కుమార్, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎస్.వెంకటేశ్వరరావు, పార్వతీపురం, సీతానగరం ఎంఈఓలు కె ప్రసాదరావు, సూరిదేముడు, స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ ఎం.మురళీకృష్ణ, డీటీ గాంధీ, ఎం శ్రీనివాసరావు, స్థానిక ప్రిన్సిపాల్ మధుబాబు రాజేంద్ర పాల్గొన్నారు.

27 తులాల బంగారం చోరీ


చిందరవందరగా పడి ఉన్న వస్తువులు


ఆధారాలు సేకరిస్తున్న క్లూస్‌టీమ్

- కేసు నమోదు చేసిన పోలీసులు

రాజాం సిటీ: రాజాం మున్సిపాల్టీ పరిధి పాలకొండ రోడ్డులో పొనుగుటివలస లక్ష్మీనగర్ అపార్ట్‌మెంట్‌లోని ఓ ఇంట్లో చోరీ జరిగింది. ఈ మేరకు సంతకవిటి ఎస్సై ఆర్.గోపాలరావు సోమవారం తెలిపిన వివరాల మేరకు లక్ష్మీనగర్ అపార్ట్‌మెంట్‌కు చెందిన విశ్రాంత వీఆర్వో సలాది శేషగిరి తన మూడో కుమార్తె వివాహం నిమిత్తం కుటుంబసభ్యులతో కలిసి ఈ నెల 2న ఏలూరు వెళ్లారు. ఆదివారం ఉదయం అపార్ట్‌మెంట్ వాచ్‌మన్ శేషగిరి ఇంటి తలుపులు తెరిచి ఉండడాన్ని గమనించి ఇంటి యజమానికి ఫోన్‌చేశాడు. అక్కడినుంచి బయలుదేరి సోమవారం ఇంటికి చేరుకున్న శేషగిరి ఇంటి తాళాలు పగలగొట్టి, ఇంట్లో వస్తువులు చిందరవందరగా ఉండడాన్ని గమనించారు. ఇంట్లో బంగారు ఆభరణాలు లేకపోవడంతో దొంగలు పడ్డారని గుర్తించి సంతకవిటి పోలీసులకు సమాచారం అందించారు. ఏడు తులాల బంగారు హారాలు రెండు, ఐదు తులాల గాజులు, రెండు తులాల నల్లపూసలు, నాలుగు తులాల బంగారు నెక్లెస్‌లు 3, రెండు తులాల బ్రాస్‌లెట్స్ 2, తులం బంగారు చైను, తులం బంగారు బాల్ గొలుసు ఒకటి, ఒకటిన్నర తులం మరో చైన్, ఒకటిన్నర తులం నెక్లెస్ ఒకటి, రెండు తులాల పది జతల చెవిదిద్దులు మొత్తం 27 తులాల బంగారు ఆభరణాలు అపహరణకు గురైనట్లు పోలీసులకు అందజేసిన ఫిర్యాదులో వివరించారు. ఈ మేరకు రాజాం రూరల్ సీఐ హెచ్.ఉపేంద్ర. సిబ్బంది, క్లూస్‌టీమ్‌తో కలిసి వచ్చి ఆధారాలు సేకరించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపడుతున్నామని ఎస్సై తెలిపారు.

నవంబర్ 6 నుంచి కంటి పరీక్షలు


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ సుకుమార్ బాబు

పార్వతీపురంటౌన్: జిల్లా వ్యాప్తంగా నవంబర్ 6వ తేదీ నుంచి వచ్చే ఏడాది జనవరి 20వ తేదీ వరకు మొదటి విడతగా, 6 మండలాల పరిధిలో ఉన్న 138 సచివాలయాల పరిధిలో నేత్ర పరీక్షలు నిర్వహించనున్నట్లు పార్వతీపురం మన్యం జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ సుకుమార్ బాబు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన జిల్లాలో పనిచేస్తున్న నేత్ర వైద్యాధికారులు, నేత్ర వైద్య సహాయకులతో సమావేశం నిర్వహించి ఎలాంటి ఏర్పాట్లు చేసుకోవాలి? విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్న విషయాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కంటి తనిఖీలు చేసిన వారికి దృష్టి దోషం ఉంటే మళ్లీ నేత్ర పరీక్షలు నిర్వహించాలని, ఈ కార్యక్రమంలో వయసు మళ్లిన వాళ్లందరికీ నేత్ర పరీక్షలు చేయాలని ఆదేశించారు. నేత్ర వైద్య శిబిరంలో పరీక్షలు చేసిన వారి వివరాలు ఎలా పొందు పరచాలో వివరిస్తూ మెల్లకన్ను, గాయాల వలన వచ్చే క్యాటరాక్ట్ శస్త్ర చికిత్సల కోసం పలు సూచనలు చేశారు. సమావేశంలో జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి జిల్లాలో పనిచేస్తున్న నేత్ర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆహుతైన ఎడ్లబండి, గడ్డి


మంటలను అదుపుచేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

విజయనగరం క్రైమ్:

స్థానిక కేఎల్.పురం సమీపంలో సోమవారం సాయంత్రం ఎడ్లబండి, అందులో ఉన్న గడ్డి దగ్ధమయ్యాయి. దీనికి సంబంధించి అగ్నిమాపకశాఖ అధికారులు అందించిన వివరాలిలా ఉన్నాయి. గంట్యాడ నుంచి ఎడ్లబండిపై గడ్డిని కేఎల్.పురం తీసుకువస్తుండగా సిక్కుల గుడి దాటిన తర్వాత ఒక్కసారిగా మంటలు చెలరేగి, గడ్డితో పాటు బండి దగ్ధమైంది. దీంతో బండి యజమాని, స్థానికులు ఎడ్లను బండి నుంచి విప్పి దూరంగా కట్టారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు సిగరెట్, బీడీ వంటివి విసిరేసి ఉంటారని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ ఘటనలో సుమారు రూ.15వేల ఆస్తినష్టం వాటిల్లినట్లు అగ్నిమాపకశాఖ అధికారులు అంచనా వేశారు.

బీమా ప్రీమియం చెల్లించాలి

- జిల్లా ఉద్యాన అధికారి జమదాగ్ని

విజయనగరం ఫోర్ట్: జిల్లాలో సుమారు 13,735 ఎకరాల్లో జీడిమామిడి తోటలు సాగులో ఉన్నాయని, రైతులందరూ ఎకరాకు రూ.1500 చొప్పున బీమా ప్రీమియం చెల్లించాలని జిల్లా ఉద్యాన అధికారి జమదాగ్ని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాల వల్ల తోటలకు నష్టం కలిగితే ఎకరాకు రూ.30వేల వరకు బీమా పరిహారం అందుతుందన్నారు. గతంలో రైతుల తరఫున ప్రభుత్వమే ప్రీమియం చెల్లించేదని, ఇప్పుడు కూడా అదే పద్ధతి అమలుచేయాలంటూ ఇప్పటికే పలువురు రైతులు వినతులు అందజేయడం గమనార్హం.

మైన్స్ ఏడీగా అశోక్‌కుమార్

విజయనగరం ఫూల్‌బాగ్: మైన్స్ రీజినల్ విజిలెన్స్ స్క్వాడ్ అసిస్టెంట్ డైరెక్టర్‌గా బి.అశోక్‌కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అశోక్‌కుమార్ అమలాపురంలో ఏడీగా పనిచేసి బదిలీపై ఇక్కడకు విచ్చేశారు. ఇక్కడ ఏడీగా పనిచేసిన బి.విజయలక్ష్మి శ్రీకాకుళం బదిలీపై వెళ్లారు. ఆ స్థానంలో అశోక్ కుమార్ నియామకమయ్యారు.